

కరెన్సీ నోట్లతో దుర్గామాతను అలంకరించిన భక్తులు

## మహాలక్ష్మిగా దుర్గామాత

**ఏటూరునాగారంలో రూ.5.5లక్షల కరెన్సీ నోట్లతో అలంకరణ**

ఏటూరునాగారం, అక్టోబర్ 18 : మండలకేంద్రంలో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ స్థలంలో స్టార్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం దుర్గామాతను మహాలక్ష్మి అవతారంలో రూ. 5.5లక్షల కరెన్సీ నోట్లతో అలంకరించారు. ఈసందర్భంగా సామూహిక కుంకుమార్చన చేపట్టగా 50 మంది మహిళలు పూజలో పాల్గొన్నారు. అర్చకులు ఎల్లాప్రగడ రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు వెలకుర్తి లక్ష్మణాచారి, ముక్కెర భిక్షపతి, పున్నెం కిరణ్, మడిగల నరేశ్, గంజి రమేశ్, ముక్కెర లాలయ్య, పున్నెం ప్రశాంత్, ఉట్నూరి రాంబాబు, పర్వతాల ప్రసాద్, మంతెన బ్రహ్మం పాల్గొన్నారు.




మహదేవపూర్ : పార్టీలో చేరిన సూరారం గ్రామస్తులతో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు, జడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి

## యువత చేతిలోనే దేశ భవిష్యత్తు

- మంథని అభ్యర్థి పుట్ట మధు
- బీఆర్ఎస్‌లో చేరిన గంగారం, సూరారం గ్రామస్తులు

కాటారం/మహదేవపూర్, అక్టోబర్ 18 : బీఆర్ఎస్‌లో చేరికల పర్వం కొనసాగుతున్నది. కాటారం, మహదేవపూర్ మండలాల్లోని గంగారం, సూరారం గ్రామాలకు చెందిన 150 మంది యువకులు, మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. బుధవారం మంథనిలోని పుట్ట మధు రాజగృహాలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు, భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేశ్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రభుత్వం,పుట్ట మధు చేస్తున్న అభివృద్ధి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, గొప్పగా ఆలోచన చేస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో కష్టపడి పని చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నేత జక్కు రాకేశ్, కాటారం మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కుడుదుల రాజబాబు, మహదేవపూర్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, సర్పంచ్ శ్రీపతిబాపు, సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, యూత్ మండల అధ్యక్షుడు ఎండీ అలీం ఖాన్, నీలారపు శ్రీధర్, తలారి రవిసాగర్, చకినాల సంతోష్, చెన్నూరి రాజబాపు పాల్గొన్నారు.



కాటారం : బీఆర్ఎస్‌లో చేరిన గంగారం గ్రామస్తులు

# బీఆర్ఎస్‌కు అండగా ఉండాలి

- సర్కార్ సంక్షేమంతో అన్ని వర్గాలకు సమన్యాయం
- అభివృద్ధి, మ్యానిఫెస్టో, సంక్షేమ పథకాలను కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలి
- పార్టీపై ప్రజలకు విశ్వాసం ఉంది
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- మొగుళ్లపల్లి మండలంలో పర్యటన
- పలు గ్రామాల్లో ప్రచారం, బీఆర్ఎస్ శ్రేణులతో సమావేశం



మొగుళ్లపల్లిలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

చిట్యాల(మొగుళ్లపల్లి), అక్టోబర్ 18 ; అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మొగుళ్లపల్లి మండలకేంద్రంతోపాటు గుడిపాడ్, గుండ్లకర్తి, బంగ్లపల్లి, వేములపల్లి, నర్సింగపూర్, మెట్టుపల్లి, మొట్లపలి, గణేశ్‌పల్లి, కొరికిశాల, పోతుగల్లు, ఇప్పలపల్లి గ్రామాల్లో పర్యటించి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారు. పార్టీ బలా బలాలు, రాష్ట్ర సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోపై కార్యకర్తలతో సమీక్షించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి బూత్ కన్వీనర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలన్నారు. బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పట్టేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పదేళ్లలో అభివృద్ధి, సంక్షేమాన్ని జొడెద్దులుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లిందన్నారు. ఇప్పటి వరకు చేసిన ప్రగతిని ప్రజలకు నేరుగా వివరించే అద్భుత అవకాశం మనకే దక్కుతుందన్నారు. సంక్షేమ ఫలాలు అందుకున్న ప్రతి ఒక్కరితో మమేకమై ఓట్లు అడగాలన్నారు. నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం నెరవేర్చిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. ఆలోచించి పనిచేసే కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ యార సుజాతా సంజీవరెడ్డి, జడ్పీటీసీలు జోరుక సదయ్య, వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, పులి తిరుపతిరెడ్డి, చిట్యాల మార్కెట్ చైర్మన్ కొడారి రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగారావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామాధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులతో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

## దేశంలోనే ప్రజాదరణ పొందిన పార్టీ బీఆర్ఎస్


**ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

కృష్ణకాలనీ, అక్టోబర్ 18 : దేశంలోనే ప్రజాధరణ పొందిన పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయలో భూపాలపల్లి మున్సిపల్ పరిధి 1వ వార్డు గడ్డిగానిపల్లి నుంచి కాంగ్రెస్, బీజేపీకి చెందిన 50మంది యువకులు మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. నేటి నుంచి 40 రోజుల వరకు ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ గెలుపునకు కృషిచేయాలని కోరారు. భూపాలపల్లి గడ్డ.. నేడు బీఆర్ఎస్‌కు అడ్డాగా మారిందన్నారు. అందుకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలే నేరుగా పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, కౌన్సీలర్లు, నాయకులు బైరెడ్డి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# ఆదరించి ఆశీర్వదించండి

- పేదింటి బిడ్డకు ఒక్క అవకాశం ఇవ్వండి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పేదలకు వరం
- బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి
- ఏటూరునాగారం, శివ్వాపూర్, గోగులపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం

ఏటూరునాగారం, అక్టోబర్ 18 : 'మీ ఆడబిడ్డను ఆదరించి మనస్ఫూర్తిగా ఆశీర్వదించండి' అని ములుగు, బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ప్రజలను కోరారు. బుధవారం ఆమె మండలకేంద్రంలోని ఓడవాడ, శివ్వాపూర్, గోగులపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మొదట ఆమె మండలకేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయలో మొక్కులు చెల్లించి పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావుతో కలిసి ప్రచారం ప్రారంభించారు. ప్రధాన వీధి వెంట మంగళ హారతులు, బతుకమ్మ ఆట పాటలతో మహిళలు స్వాగతం పలికారు. వృద్ధులు, యువ ఓటర్లను కలిసి ఎంతోమందికి అవకాశం ఇచ్చారు. తాను పేదింటి బిడ్డనని ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదన్నారు. ప్రతి ఓటరు తనను ఆదరిచాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో నిరుపేద వర్గాలకు వరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రాగానే రేషన్ కార్డుపై సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం మొదలవుతుందని వృద్ధులకు వివరించారు. పింఛన్ కూడా పెరుగుతుందన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ.3వేల భృతి మహిళలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, ఎంపీటీసీ కోట నర్సింహులు, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్‌రావు, వలిబాబా, తాడూరి రఘు, సప్పిడి రాంనర్సయ్య, పర్వతాల రమేశ్, ఎజాజ్, సర్దార్ పాషా, బెడిక రమేశ్, రంజిత్, కాకులమర్రి చిట్టిబాబు, చెన్న రాంబాబు, బట్టు రమేశ్, కుమ్మరి చంద్రబాబు, మెరుగు వెంకటేశ్వర్లు, ఈసం స్వరూప, తిరుపతమ్మ, లొటపెట్టల రాజేశ్ పాల్గొన్నారు.



తాడ్వాయి : బీఆర్ఎస్‌లో చేరినవారితో ములుగు అభ్యర్థి నాగజ్యోతి, నాయకులు

## మ్యానిఫెస్టోతో కాంగ్రెస్‌కు ఖేల్ ఖతం

- ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి
- బీఆర్ఎస్‌లో చేరిన 50మంది కాంగ్రెస్ కార్యకర్తలు

తాడ్వాయి, అక్టోబర్18 : బీఆర్ఎస్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోతో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెదిన 50మంది కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ గ్రామ అధ్యక్షుడు బంగారి సాంబయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా నాగజ్యోతి గులాబీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందన్నారు. కొన్ని పార్టీలు అధికారమే లక్ష్యంగా అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. అడ్డగోలు మాటలు విని మోసపోవద్దని కేసీఆర్ ఏం చెప్తారో అదే చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, ఉప సర్పంచ్ ఇంద్రారెడ్డి, జీసీసీ డైరెక్టర్ పురుషోత్తం, నాయకులు సలెందర్, యాదిరెడ్డి, చంద్రయ్య, గోపాల్‌రెడ్డి, శ్రీరాములు, మనోజ్‌రెడ్డి, నితిన్, మంథెన శ్రీను, నాగరాజు, సురేశ్ పాల్గొన్నారు.